తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, జూలై 23, 2025 | సంపుటి-1 సంచిక-223 పేజీలు- 12

The Largest Readers Local Digital Daily

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

- బడీడు పిల్లలు పాఠశాలకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలి
- ఆపరేషన్ ముస్కాన్ లో 20 రోజుల వ్యవధిలో 84మంది బాలల సంరక్షణ
- జిల్లా వ్యాప్తంగా 50 కేసుల నమోదు
- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు

8



## అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాగ్రహం!

- నాగుసానిపల్లిలో అక్రమ మట్టి రవాణాపై నిరసన!
- పట్టించుకోని అధికారులు

4





# అధికారులకు తెలిసే అపర్ణార్వణం!



3



- రియల్ ఎస్టేట్ స్వలాభం కోసం భారీ కుట్రలు
- అడ్డు గోడలతో అడ్డగోలు ఆటలు ఆడుతున్న నిర్మాణ సంస్థ
- ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళినా అడ్డుకునే ప్రయత్నం శూన్యం
- నిద్రావస్థలో టాస్క్‌ఫోర్స్ బృందం
- చర్యలు ఎందుకు తీసుకోరని ప్రశ్నిస్తున్న నాగులపల్లి గ్రామస్తులు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు హైడ్రా కమిటీ వేసి దూకుడు పెంచి అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపిస్తూ కబ్జారాయుళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు... అయితే సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ ఈదల నాగులపల్లిలో ప్రభుత్వ స్థలంలో అడ్డు గోడలు నిర్మిస్తున్న ఓ బడా సంస్థపై మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉంది..అక్రమ నిర్మాణం జరుగుతుందని స్థానికులు రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికా రులకు ఫిర్యాదు చేసినా..అధికారులు మాత్రం కనీసం ఆవైపు కన్నెత్తి కూడా చూడడం లేదు..ఇందులో విచిత్రమైన విషయం ఏమిటంటే అడ్డుగోడ నిర్మాణం అధికారులకు తెలిసే జరగడం విచిత్రం..నిర్మాణం మొదట్లోనే ఫిర్యాదులు అందినా అడ్డుకునే చర్యలు చేపట్టలేదంటే నిర్మాణ సంస్థకు అధికారుల వత్తాసు ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు..

(రామచంద్రాపురం-సిరిన్యూస్)



సిరి ఎఫెక్ట్

## నాగుసానిపల్లికి బస్సు సౌకర్యం

- సిరి కథనానికి స్పందించిన అధికారులు
- గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన ఆర్టీసీ!

5

## నాణ్యమైన సన్నబియ్యం అందించాలి

- ఇతర సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు వర్తిస్తుంది
- 20 లక్షల రేషన్ కార్డులను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం
- ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం
- ఉచితంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది
- మంత్రి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ
- ఏ ప్రభుత్వం ఉన్నా ప్రజల అవసరాలను బట్టి పంపిణీ జరుగుతుంది
- సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు

2



## ప్రొటోకాల్ రగడ

- ఫ్లెక్సీలో గజ్వేల్ ఎమ్మెల్యే, దుబ్బాక ఎమ్మెల్యే ఫొటోలు లేకపోవడంతో ఆగ్రమం
- కాంగ్రెస్ కి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నేతల నినాదాలు
- బీఆర్ ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య ఘర్షణ
- సర్దిచెప్పిన జిల్లా కలెక్టర్, పోలీసులు

# నాణ్యమైన సన్నబియ్యం అందించాలి

- ఇతర సంక్షేమ పథకాలకు రేషన్ కార్డ్ వర్తిస్తుంది
- మంత్రి వివేక్,మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి,జూలై 22 (సిరి న్యూస్)** రేషన్ కార్డు అనేది సన్న బియ్యం కోసం మాత్రమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకునేందుకు అర్హతగా వర్తిస్తుందని రాష్ట్ర మంత్రి వివేక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో సిద్దిపేట శాసనసభ నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట అర్బన్ మండలం, గజ్వేల్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కొండ పాక మండలానికి చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డు మంజూరు ప్రొసీడింగ్ లను సిద్దిపేట శాసనస భ్యులు హరీష్ రావుతో కలిసి రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అందజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ హైమావతి, ఎం ఎల్ సి యాదవ రెడ్డి,దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, సిద్దిపేట అర్బన్, కొండపాక తాసిల్దారులు లబ్ధిదారులు తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా ఇరవై లక్షల నూతన రేషన్ కార్డులను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ప్రభుత్వ హామీ మేరకు రేషన్ కార్డు ఉన్నవారికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎవరు ఊహించలేద ని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా, పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేప ట్టిందన్నారు. రూ . తొమ్మిది వేల కోట్ల సన్న బియ్యం పంపిణికి రాష్ట్ర వ్యాప్తంగా ఖర్చు చేస్తుందని,గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు చాలామంది లబ్ది దారులు వండుకొని తినకుం డా అమ్మేవారు,ఇప్పుడు ప్రజలు ప్రభుత్వం సరఫరా చేసే సన్నబియ్యాన్ని సంతోషంగా తింటున్నారని, నాణ్యమైన సన్న బియ్యం సరఫరా అయ్యేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రజా పాలన ద్వారా నెరవేరుస్తు న్నామని, నాణ్యమైన విద్యను నిరుపేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టామని,1970 సంవత్సరాల్లో ఇందిర మ్మ బీద ప్రజలకు అసైన్ భూములను పంపిణీ చేసిందని,ఇండ్లను నిర్మించి ఇచ్చారని,వారి స్ఫూర్తితో పన్నెండు సంవత్సరాల క్రితం కూడా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చామని,ప్రతి నియోజకవర్గం కు మూడు వేల ఐదు వందల ఇందిరమ్మ ఇండ్లను అంది స్తున్నామని,వాటిని మరింత పెంచడానికి ముఖ్యమంత్రి ని కోరడం జరిగిందన్నారు. ఇండ్లు కట్టు కోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా




ముందస్తు రుణాలను అందిస్తున్నామని, బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు రూ.లక్ష అందించడం జరిగిందన్నారు. సిద్దిపేట శాస నసభ్యులు హరీష్ రావు మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని, ఏ ప్రభుత్వం ఉన్నా కూడా,ప్రజల అవసరాలను బట్టి పంపిణి జరు గుతుందన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులో ఉన్న ఒక్క సభ్యునికి హారు కేజీల బియ్యం ఇస్తే ఈ ప్రభుత్వం కేవలం నాలుగు కిలోలు మాత్రమే ఇస్తుందని, కొత్తగా కార్డులను పొందిన వారికీ ఈ నెల నుంచే సన్నబియ్యం పంపిణీ చేయాలని,రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యంలో నూకలు ఎక్కువగా ఉండి అన్నం ముద్దగా అవుతుందని ఆరో పణలు వస్తున్నాయని, దొడ్డు బియ్యాన్ని మార్చి పాలిష్ చేసిన బియ్యాన్ని సన్న బియ్యం గా సరఫరా చేస్తున్నా రని, నాణ్యమైన బియ్యం సరఫరా చేసేలా ప్రభుత్వం పర్యవేక్షించాలని, జిల్లా అభివృద్ధికి మంత్రి సహకరిం చాలని కోరారు.





## ప్రొటోకాల్ రగడ

సిద్దిపేట కలెక్టరేట్లో తెలంగాణ మంత్రి వివేక్ పాల్గొన్న రేషన్ కారుల పంపిణీ కార్యక్రమంలో ప్రొటోకాల్ రగడ నెలకొంది. సమావేశం ప్రారంభా నికి ముందు ఫ్లెక్సీలో గజ్వేల్ ఎమ్మెల్యే,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ల ఫోటోలు లేవంటూ బిఆర్ఎస్ కార్య కర్తలు నిరసన వ్యక్తం చేశారు. దీటుగా కాంగ్రెస్ నేతలు సైతం నినాదాలు చేశారు. బిఆర్ఎస్ కు వ్యతి రేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ కు వ్యతిరే కంగా బిఆర్ఎస్ కార్యకర్తలు పోటా పోటీగా ఆందోళన చేపట్టారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పరస్పర నినాదాలతో కలెక్టరేట్ సమావేశ మందిరం హోరెత్తింది. మరోవైపు ఉదయాన్నే చేరుకున్న రేషన్ లబ్ధిదారులకు స్నాక్స్, భోజన ఏర్పాట్లు చేయకపోవ డంపై అధికారులపై మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమా నికి హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యకు వేదికపై కూర్చునేందుకు ముందస్తుగా కుర్చీ ఏర్పాటు చేయకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు.జిల్లా కలెక్టర్, పోలీసులు జోక్యం చేసుకొని, ఇరు వర్గాలకు సర్ది చెప్పడంతో సమావేశం కొనసాగింది.



# పచ్చని పల్లెల్లో మద్యం చిచ్చు!

- పేరుకే కిరాణం... అమ్మేది మద్యమే..!
- నిబంధనలకు విరుద్ధంగా దాబాల్లోనూ మద్యం విక్రయాలు
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు



**దౌల్తాబాద్,జూలై22(సిరి న్యూస్):** పచ్చని పల్లెల్లో బెల్ట్ షాపులు చిచ్చుపెడుతున్నాయి. కూలీలు మద్యానికి బానిసై. తమ కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా అధి కారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఎక్కువగా కిరాణ షాపుల్లోనే దందా జరుగుతున్నా స్పందించడం లేదు. లాభాలు అధికంగా వస్తుండడంతో ఒక్కో గ్రామంలో 5 కంటే ఎక్కువగానే బెల్ట్ షాపులు నడుస్తు న్నాయి. దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా బెల్ట్ షాప్ లేని గ్రామం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకో వచ్చు. వైన్స్ షాపుల యజమానులు మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. మద్యం అధికంగా విక్ర యించాలని ప్రభుత్వం ఎక్సైజ్ అధికారుల ద్వారా ఒత్తిడి తీసుకురావడంతో మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి ఊరూరా బెల్ట్ షాపులు పెట్టి మరీ విక్రయాలు జరుపుతున్నారు.

పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. ఎక్కడ పడితే అక్కడ యథేచ్ఛగా మద్యం లభిస్తోంది. దీంతో పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగు తున్నాయి. ఫలితంగా పలువురు అప్పు చేసి తాగడంతో కాపురాలు వీధిపాలవుతున్నాయి. మండలంలోని పల్లెల్లో బెల్ట్ షాపులు దర్జాగా నడుస్తున్నాయి. అనుమ తులు పొందిన వైన్స్ షాపుల నుంచే మద్యం బెల్ట్ దుకా ణాలకు తరలుతున్నట్లు నిఘావర్గాలు పేర్కొంటు న్నాయి. ఎక్సైజ్ శాఖ నుంచే బెల్ట్ దుకాణాల నిర్వహ ణకు ప్రోత్సాహం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. గ్రామాలు, తండాల్లో బెల్ట్ షాపులు కొనసా గుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు.

ఒకవైపు బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపుతున్నా మని పోలీసులు ప్రకటిస్తుండగా.. మరోవైపు మండలం లోని 24 గ్రామాల్లో యథేచ్ఛగా మద్యం అమ్మకాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక్కో గ్రామంలో రెండు నుంచి నాలుగు వరకు బెల్ట్ షాపులు కొనసాగుతు న్నాయి. చిన్న గ్రామాల్లో 2 నుంచి 3 దుకాణాలు, పెద్ద గ్రామాల్లో 4 నుంచి 6 వరకు కొనసాగుతున్నాయి. బెల్ట్ షాపుల్లో మద్యం ఎమ్మార్పీ కంటే రూ.10 నుంచి రూ. 30వరకు అధికంగా విక్రయిస్తున్నారు. మద్యం కొనుగోలు చేయాలంటే మండల కేంద్రానికి వెళ్లాలి. దీంతో ఉన్న గ్రామాల్లోనే బెల్ట్ షాపులు అందుబాటులో ఉండటంతో ఎక్కువ ధర అయినా అక్కడే కొనుగోలు చేసి మద్యం ప్రియుల జేబులు గుల్ల చేసుకుంటు న్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించు కోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది.ఊరూరా బెట్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోంది.

మండలంలో పలు గ్రామాలలో మద్యం అమ్మకాలు లక్షల రూపాయల్లో జరుగుతున్నాయి. వైన్స్ షాపులు, వైన్స్ యజమానులు, ఎక్సైజ్ పోలీసు అధికారుల అండ దండలతో మండల వ్యాప్తంగా బెల్టాపులు ఏర్పాటవుతు న్నాయి. ప్రభుత్వం.. ఎక్సైజ్ అధికారుల ద్వారా మద్యం వ్యాపారులపై ఒత్తిడి తీసుకురావడంతో వారు సిండికేట్ గా మారి ఎక్కువ ధరకు ఊరూరా బెల్ట్ షాపులు పెట్టి అనధికారికంగా అమ్ముతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# అధికారులకు తెలిసే అపర్ణార్పణం!

- రియల్ ఎస్టేట్ స్వలాభం కోసం భారీ కుట్రలు
- అడ్డు గోడలతో అడ్డగోలు ఆటలు ఆడుతున్న నిర్మాణ సంస్థ
- ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళినా అడ్డుకునే ప్రయత్నం శూన్యం
- నిద్రావస్థలో టాస్క్‌ఫోర్స్ బృందం
- చర్యలు ఎందుకు తీసుకోరని ప్రశ్నిస్తున్న నాగులపల్లి గ్రామస్తులు





**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు హైడ్రా కమిటీ వేసి దూకుడు పెంచి అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపిస్తూ కబ్జారాయుళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు... అయితే సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ ఈదల నాగులపల్లిలో ప్రభుత్వ స్థలంలో అడ్డు గోడలు నిర్మిస్తున్న ఓ బడా సంస్థపై మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉంది..అక్రమ నిర్మాణం జరుగుతుందని స్థానికులు రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా..అధికారులు మాత్రం కనీసం ఆవైపు కన్నెత్తి కూడా చూడడం లేదు..ఇందులో విచిత్రమైన విషయం ఏమిటంటే అడ్డుగోడ నిర్మాణం అధికారులకు తెలిసే జరగడం విచిత్రం..నిర్మాణం మొదట్లోనే ఫిర్యాదులు అందినా అడ్డుకునే చర్యలు చేపట్టలేదంటే నిర్మాణ సంస్థకు అధికారుల వత్తాసు ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు..**

**(రామచంద్రాపురం-సిరిన్యూస్)**



సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో నిర్మిస్తున్న అడ్డు గోడల విషయంలో భారీ కుట్ర కోణాలు బయటకు వస్తున్నాయి. ఓ గ్రామం కనిపించకుండా తమ స్వలాభం కోసం ఓ రియల్ ఎస్టేట్ నిర్మాణ సంస్థ ఈ కుట్ర కోణానికి తెర తీసింది. సదరు బడా నిర్మాణ సంస్థకు అక్కడ వందల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉండటం, భవిష్యత్‌లో ఆ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా మార్చాలంటే రైల్వే స్టేషన్ వెనుక ఓ గ్రామం కనిపించకుండదనే కారణంతో మనుషులు కనిపించనంత ఎత్తులో గోడలు నిర్మిస్తున్నారు. అది ఎక్కడో వారికున్న సొంత జాగలో కానేకాదు.. ప్రభుత్వానికి చెందిన స్థలంలో, రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిని మూసి మరి ఈ భారీ గోడలు నిర్మిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి జిల్లాల బార్డర్‌లో ఉన్న ఈ ప్రాంతం గుండా కొండకల్, నాగులపల్లి శివార్లను కలుపుతూ రేడియల్ రోడ్డు వెళ్తోంది. నాగులపల్లి గ్రామానికి ఆనుకొని సదరు నిర్మాణ సంస్థకు వందల ఎకరాల భూమి ఉంది. గ్రామానికి సంబంధించి ఓ రైల్వే స్టేషన్ కూడా ఉంది. అక్కడ అవేమీ కనిపించకుండా, రేడియల్ రోడ్డుకు సమాంతరంగా భారీ గోడలు నిర్మించడం వెనుక ఆ నిర్మాణ సంస్థ ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత ఆరు నెలలుగా అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదులు చేసినా కనీసం చలనం లేదని వారు వాపోతున్నారు.



## అధికారుల కనుసైగల్లోనే...

నాగులపల్లిలో నిర్మిస్తున్న భారీ ప్రహారీ గోడల విషయం అధికారులకు తెలిసే జరుగుతోందని స్పష్టమవుతోంది. రామచంద్రాపురం తహసీల్దార్‌కు గ్రామస్తులు పదుల సార్లు లిఖిత పూర్వక ఫిర్యాదులు చేసినా ఒక్కరోజు కూడా అక్కడికి వెళ్లి విచారణ చేయకపోవడం శోచనీయం. గోడల నిర్మాణాలు ప్రారంభమయ్యే సమయంలో ఫిర్యాదులు చేసిన గ్రామస్తులకు అవి ఆర్అండ్‌బీ శాఖ నిర్మిస్తోందని కప్పిపుచ్చిన అధికారులు అటు తరువాత రైల్వే డిపార్ట్‌మెంట్ నిర్మిస్తోందని ఫిర్యాదుదారులను దారి మళ్లించారు. కానీ ఓ బడా నిర్మాణ సంస్థ ప్రలోభాలకు లొంగి ఈ గోడల విషయంలో అందరినీ తప్పుదారి పట్టించారని, సదరు సంస్థపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ముందునుండే డిమాండ్ చేస్తున్నారు.

## చతికిలబడ్డ చట్టం....

మున్సిపాలిటీల పరిధిలో అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ చట్టం 2019లోని టీఎస్‌బీపాస్‌కు కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా లేఅవుట్ పర్మిషన్, భవన నిర్మాణాలకు అనుమతులు, తదితర ప్రక్రియను పటిష్ఠం చేసేందుకు కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందాలను సైతం నియమించింది. నిబంధనలను అతిక్రమించే వారిపట్ల కఠినంగా వ్యవహరించేలా టాస్క్‌ఫోర్స్ బృందాలకు విస్తృత అధికారాలను ప్రభుత్వం కట్టబెట్టింది. అందులో భాగంగా అనుమతులు లేని నివాస గృ హాలు, కమర్షియల్ భవనాలతోపాటు ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలను ఎలాంటి ముందస్తు నోటీసులు జారీ చేయకుండానే నేరుగా కూల్చే అధికారం టాస్క్‌ఫోర్స్ బృందాలకు ఉంది. ఆ చట్టం ప్రకారం అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే గతకొద్ది రోజులుగా నాగులపల్లిలో అక్రమ గోడ నిర్మాణాలు జరుగుతున్నా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు పట్టించుకోక పోవడంతో చట్టం చతికిలబడ్డట్లు కనిపిస్తోంది.

## ఉన్నతాధికారుల చర్యలు శూన్యం

నాగులపల్లిలో ఓ బడా నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న భారీ గోడల విషయం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినా చర్యలకు ఆదేశించకపోవడం వెనక మతలబు ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రేడియల్ రోడ్డుకు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నా కనీసం స్థానిక తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేయకపోవడం, గోడల నిర్మాణాలపై విచారణ చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పలుకుబడి కలిగిన ఆ నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవడానికి అధికారులకు జంకుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు నాగులపల్లిలో నిర్మిస్తున్న అడ్డు గోడలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాగ్రహం!




- నాగుసానిపల్లిలో అక్రమ మట్టి రవాణాపై నిరసన!
- ప్రమాదంలో బ్రిడ్జి ... పట్టించుకోని అధికారులు

**పాపన్నపేట జులై 22 (సిరి న్యూస్)** మండలంలో అక్రమ మట్టి మాఫియా స్వైరవిహారం చేస్తుంటే, చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కళ్లు మూసుకుని కూర్చున్నారు. ఈ నిర్లక్ష్యానికి పరాకాష్టగా, నాగుసానిపల్లి గ్రామ ప్రజలు అక్రమ మట్టి రవాణాపై తిరగబడ్డారు! ప్రమాదంలో ప్రాణాలు, దెబ్బతింటున్న వసతులు షేరిపల్లి, కందడి వాణి కుంటల వద్ద 'మట్టి పూడిక తీత పేరుతో భారీ ఎత్తున అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ అక్రమ తవ్వకాలతో వెలికితీసిన మట్టిని భారీ టిప్పర్ల ద్వారా నాగుసానిపల్లి మీదుగా అడ్డగోలుగా తరలిస్తున్నారు. దీంతో గ్రామంలోని రోడ్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అంతేకాదు, శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జిపై నుంచి భారీ టిప్పర్లు నిరంతరం వెళ్లడంతో అది ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉంది. ఇది గ్రామస్తుల ప్రయాణానికి ముప్పుగా పరిణమించింది. ఈ అక్రమ రవాణా వల్ల మిషన్ భగీరథ పైపులైన్లు కూడా పగిలిపోతున్నాయి, దీనితో గ్రామస్తులకు తీవ్రమైన తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి.



### సహనం నశించిన గ్రామస్తులు అడ్డుకున్న అక్రమ రవాణా

అధికారుల నిర్లక్ష్యం,మట్టి మాఫియా ఆగడాలపై గ్రామస్తుల సహనం నశించింది. తమ గ్రామానికి జరుగుతున్న నష్టాన్ని, ప్రాణాలకు ఉన్న ముప్పును నివారించుకోవడానికి నాగుసానిపల్లి ప్రజలు ఒక్కటయ్యారు. వారి గ్రామం గుండా వెళ్తున్న భారీ టిప్పర్లను అడ్డుకుని, అక్రమ మట్టి రవాణాను నిలిపివేశారు. అయితే, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో గ్రామస్తులు చెల్లాచెదురయ్యారు. గ్రామస్తులు వెళ్లిపోగానే మట్టి టిప్పర్లు యధావిధిగా తమ రవాణాను కొనసాగించాయి.

### అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు

ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు? వారి నిర్లక్ష్యం వల్ల మా ప్రాణాలకే ప్రమాదం ఏర్పడింది" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉన్నా, అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మట్టి తవ్వకాలపై, భారీ టిప్పర్ల రవాణాపై తక్షణమే చర్యలు తీసుకుని, గ్రామస్తుల ప్రాణాలకు భద్రత కల్పించాలని నాగుసానిపల్లి గ్రామ ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



## ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరించండి

- మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

**గజ్వేల్ జూలై,22 (సిరి న్యూస్)** మల్లన్న సాగర్ ముంపు గ్రామాలైన ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరుతూ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ నాయకులు,ఏఎంసీ డైరెక్టర్ నర్సింహారెడ్డి, అంజద్, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.





## కొండపోచమ్మ సాగర్ లో యువకుని గల్లంతు

**సిద్దిపేట ప్రతినిధి,జూలై 22 (సిరి న్యూస్)** స్నేహితులు సరదాగా జలాశయానికి వస్తే అనుకోని సంఘటనతో వారు తీవ్ర దుఃఖం లో మునిగిపోయారు. మంగళవారం ఉదయం హైదరాబాదు నుంచి ఆరుగురు స్నేహితులు కొండపోచమ్మ సాగర్ జలాశయానికి వచ్చి సరదాగా స్నానం చేస్తుంటే సాయి కృష్ణ అనే యువకుడు జలాశయంలో గల్లంతయ్యాడు. మిగతా స్నేహితులు ఎంత గాలించిన స్నేహితుని ఆచూకీ దొరకకపోవడంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అనుకోని సంఘటన జరగడంతో విహారం కాస్త విషాదంగా మారింది. యువకుని ఆచూకీ కోసం పోలీసులు ఇంకా గాలిస్తున్నారు.

## గాయపడ్డ గీత కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### పందిల్ల గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్


**సిద్దిపేట రూరల్,జూలై 22 (సిరి న్యూస్)** ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడి తీవ్ర గాయాలైన గీత కార్మికుడు గాధగోని శ్రీనివాసులు ప్రభుత్వం ఆదుకోవాలని పందిళ్ళ గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రశాంత్ గౌడ్ కోరారు. తీవ్ర గాయాలైన బాధితున్ని తోటి గీత కార్మికులు 108 ద్వారా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, ప్రధమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన శ్రీనివాసును ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.





# రాజకీయాల్లోకి యువత

- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి గట్టి పోటీ తప్పదా..?
- శుభ పరిమాణం అంటున్న రాజకీయ విశ్లేషకులు.
- ప్రజల మద్దతు కోసం విశ్వ ప్రయత్నాలు




**టేక్మాల్ జులై 22 ( సిరి న్యూస్)** టేక్మాల్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి గ్రామాల్లో ప్రారంభమైంది. స్థానిక పోరుకు సంబంధించి ఒక్కో అడుగు ముందుకు పడుతుందనే చేప్పవచ్చు. తాజాగా ఎన్నికలు నిర్వహించే వార్డు, సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేయడంతో క్షేత్రస్థాయిలో గ్రామాల్లో రాజకీయం వేడెక్కుతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులను జారీచేసింది. స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు పంచాయతీ రాజ్ చట్టం-2018 లోని సెక్షన్ 285(ఏ) లో సవరణ చేయడానికి గవర్నర్ ఆమోదం కోసం ఇప్పటికే ఆర్డినెన్స్ ముసాయిదాను పంపింది. గవర్నర్ దగ్గరి నుండి ఆర్డినెన్స్ రావడమే తరువాయి అన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియలో ముందుకెళు తుంది. ఎన్నికల నిర్వహణకై ప్రభుత్వ అడుగులకు తగ్గట్టుగానే ఎన్నికల రంగంలోకి దిగి తమ అదృష్టంను పరీక్షించుకునేందుకు స్థానిక నాయకులు, ఔత్సాహికులు, ముఖ్యంగా యువత సిద్ధమవుతున్నారు ఎవరికివారు. తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు దీంతో మండల పరిధిలో ఆయా గ్రామాల్లో రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. ఇన్నాళ్లు ప్రజలతో అంటి ముట్టనట్లు ఉన్నవారు సైతం ఒక్కసారిగా గ్రామాల్లో కలియ తిరుగుతూ ప్రజల సమస్యలను నేరుగా వాళ్ళ దగ్గరకే వెళ్లి తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. గ్రామంలో ముఖ్యమైన వ్యక్తులను కలుస్తూ వారి ఆశీస్సులను పొందే ప్రయత్నాలు చేస్తున్నారు. తాము గెలిస్తే గ్రామాభివృద్ధికి చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరిస్తూ వారినుండి మద్దతును కూడగట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇన్ని రోజులు ఏ పార్టీలో సభ్యత్వం లేని వారు కూడా ఆయా పార్టీల మద్దతును పొందేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

### రాజకీయల వైపు యువత చూపు

ఒక్కప్పుడు రాజకీయాలంటే ఆసక్తి చూపని యువత ధోరణిలో ప్రస్తుతం మార్పు కనిపిస్తోంది. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాకనో, సమాజంలో ప్రజా ప్రతినిధులకు ఉన్న ఫ్యాన్స్ పాలోయింగో, రాజకీయాల్లో ఉంటే ఏదైనా సాధించవచ్చనే నమ్మకంతో కొందరు, డబ్బు సంపాదనతో పాటు సమాజంలో పరపతి పెరుగుతుందని మరికొందరు, భ్రష్టు పట్టిన రాజకీయాల్లో నూతన ఒరవడిని సృష్టించాలని మరి కొంతమంది యువత రాజకీయలవైపు ఆకర్షితులవుతున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, ఎంపీ పదవులను అధిష్టించిన వారిలో చాలా మంది స్థానిక సంస్థల నుండే తమ రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టినవారే కావడం కూడా యువత స్థానిక సంస్థల ఎన్నికల వైపు చూడడానికి కారణంగా చెప్పవచ్చు. గ్రామంలో, మండలంలో తమ పట్టును పెంచుకుంటే ఏ రాజకీయ పార్టీలోనైనా నేతగా ఎదిగే ఆస్కారం ఉండటంతో మొదట స్థానిక పదవుల్లో నెగ్గేందుకు చాలా మంది యువత గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామ సర్పంచ్ పదవిపై దృష్టి పెడుతున్నారు. లక్షలు ఖర్చైన అయిన పర్వాలేదు కానీ టార్గెట్ సర్పంచ్ గిరి మిస్ కావద్దనే పట్టుదలతో రాజకీయ అరంగేట్రం చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక ఎన్నికలపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న పలు పార్టీల నాయకులు ఏ నాయకుడు వస్తే బాగుంటది ఏ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే బావుంటుందని ప్రజల నుండి మద్దతు కూడగడుతున్నారు. పలు పార్టీల నాయకులు సొంతంగా క్రియేట్ చేసుకున్న సోషల్ మీడియా గ్రూప్ల్లో వాటిని తెగ వైరల్ చేసుకుంటున్నారు. ఏది ఏమైనా సరే ఈసారి పెద్ద సంఖ్యలో యువత రాజకీయలవైపు ఆసక్తి చూపుతుండడం శుభ పరిణామమని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి గట్టి పోటీ తప్పదా

ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలలో దాదాపు ప్రతి చోట గట్టి పోటీ తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఇది వరకు ఎన్నడూ లేని విధంగా పెద్ద సంఖ్యలో పోటీ చేసేందుకు ఆశావహులు ముందుకు రావడంతో ప్రధాన రాజకీయ పార్టీలైనా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ లకు స్థానిక పోరు తలనొప్పిగా మారేలా ఉందనే భావన ఆయా పార్టీల నేతల్లో నెలకొంది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటం , బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండటంతో అంతట త్రిముఖ పోరు తప్పదనే భావన సర్వత్రా వినబడుతుంది. ఇప్పటికే పలువురు ఆశావహులు ఆయా పార్టీల పెద్దలను కలుస్తూ తాను సర్పంచ్ ఎన్నికలలో పోటి చేస్తున్నాని పార్టీ మద్దతు తనకే లభించేలా చూడాలని కోరుతున్నారు. ఏదేమైనా స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేవరకు వేచి చూడాలి మరి..



## యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తా

### యూనియన్ అధ్యక్షులు ఆలకుంట రాజు

సిద్దిపేట టౌన్,జూలై 22 (సిరి న్యూస్) యూనియన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఇసుక సప్లై యూనియన్ అధ్యక్షుడు ఆలకుంట రాజు అన్నారు. సిద్దిపేట ఇసుక సప్లై యూనియన్ అధ్యక్షునిగా ఆయన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇసుక రవాణాలో అక్రమాలు జరగకుండా, యూనియన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యక్షులుగా పోశయ్య, కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా శివరాత్రి నగేష్, కార్యదర్శిగా హైమద్, క్యాషియర్లుగా రాములు, రమేష్లను సభ్యులు ఎన్నుకున్నారు.


సిరి

బస్సులు లేక ఆగాచాట్లు

- విద్యార్థుల పాలిట శాపంగా మారిన బస్సుల కొరత
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం
- గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తు అంధకారం
- ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా నిరసన

పాపన్నపేట జులై 9 (సిరి న్యూస్): కొడపాక, శేరిపల్లి, నాగుసానిపల్లి గ్రామాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు, సరైన బస్సు సౌకర్యం లేక నిత్యం నరకం చూస్తున్నారు. పల్లెల నుంచి మెదక్, పాపన్నపేటలో ఉన్న పాఠశాలలు, కళాశాలలకు చేరుకోవాలంటే కొడపాక నాగుసానిపల్లి మీదగా మెయిన్ రోడ్ అయినా ఏడుపాయల కమన్ వరకు ఎనిమిది కిలోమీటర్ల దూరం. సరైన బస్సులు లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. సమయానికి బడికి వెళ్లలేక, తిరిగి ఇంటికి రాలేక ఈ విద్యార్థులు పడుతున్న అవస్థలు బాగానే ఉన్నాయి.

అధిక ... సమస్యలు ... పిల్ల... న్నారు. ... లకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమని ..ఈ సమస్యపై మెదక్ ఆర్టీసీ డిపో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. అధికారులు తమ సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, వారి నిర్లక్ష్యం తమ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోందని విద్యార్థులు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి, తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.



# నాగుసానిపల్లికి బస్సు సౌకర్యం

- సిరి కథనానికి స్పందించిన అధికారులు
- గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన ఆర్టీసీ!

**పాపన్నపేట జులై 22 (సిరి న్యూస్)** బస్సులు లేక అగచాట్లు' అంటూ ఈ నెల 10న సిరి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మెదక్ ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించారు. ఈ వార్త కథనం నాగుసానిపల్లి గ్రామస్తులు మరియు విద్యార్థుల దీర్ఘకాలిక సమస్యను వెలుగులోకి తీసుకురావడంతో, మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వీరబాబు స్వయంగా సర్వే నిర్వహించి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించారు. మంగళవారం నాగుసానిపల్లికి ఆర్టీసీ బస్సు రావడం పట్ల గ్రామస్తులు, విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సిరి దినపత్రికలో కథనం వచ్చిన వెంటనే, స్థానికులు ఏకమై డిపో మేనేజర్ సురేఖకు వినతిపత్రం సమర్పించారు. దీనిపై వెంటనే స్పందించిన అధికారులు పరిశీలన జరిపి మంగళవారం నుండి బస్సు సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా, తమ సమస్యను వెలుగులోకి తెచ్చి, పరిష్కారానికి మార్గం చూపిన సిరి దినపత్రికకు గ్రామస్తులు మరియు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

- ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తిచేయాలి
- లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి
- ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంట్రల్ సేవలను వినియోగించుకోవాలి
- ఇన్వెస్టిగేషన్లో మెలకువలు నేర్చుకోవాలి
- మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్‌లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్







**సంగారెడ్డి ప్రతినిధి జులై 22 (సిరి న్యూస్) :**మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా ఈ రోజు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్లో ఉండాలన్నారు. అత్యాచార, పొక్సో కేసులలో ధర్యాప్తును వేగవంత చేయాలని, నిర్ణిత గడువులో దోషులను న్యాయస్థానం ముందు ఉంచాలని అన్నారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ఎఫ్.ఎస్.ఎల్ పెండింగ్ రిపోర్ట్స్ పొంది, కేసులను ఫైనల్ చేయాలని అన్నారు. నెంబర్ పెండింగ్ కేసులలో సంభందిత మెజిస్ట్రేట్ లతో డిస్కస్ చేసి సిసి నెంబర్ లను తీసుకోవాలని యస్.హెచ్.ఓ లకు సూచించారు. ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని, ఇన్వెస్టిగేషన్ లో మెళకువలు నేర్చుకోవాలని అన్నారు. నేరం జరిగిన వెంటనే నేరస్థాలనికి చేరుకొని, నేరస్థలంలో ఉన్న సాక్షాదారాలు చెరిగిపోకుండా ప్రొటెక్ట్ చేస్తూ నేరస్థల చిత్రపటాలు తీయించాలని, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం సహాయాంతో ఆధారాలు సేకరించాలని అన్నారు. ఆస్తి సంభందిత నేరాలకు సంభందించి పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, పాపిలోన్ డివైస్ ను వినియోగించి, ఛాయిస్ ప్రింట్ ద్వారా వీలైనంన్ని ఎక్కువ కేసులను ఛేదించాలని అన్నారు. గ్రేవ్, ఆస్థి సంభందిత నేరాలలో నేరస్తుల ఫింగర్, అరచేతి ముద్రలు తప్పనిసరిగా చేకరించి, ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల నేరాలను ఛేదించడంలో ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం సిబ్బంది సేవలు అభినందనీయం అని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, డ్రగ్ దుర్వినియోగం ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని యస్.హెచ్.ఒ లకు సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆన్లైన్ లో వీడియో కాల్స్ చేసి, పోలీసు అధికారులం అంటే నమ్మరాదని, ఏ పోలీసు అధికారులు వీడియో కాల్స్ చేయరాని గుర్తించాలని అన్నారు. డిజిటల్ అరెస్ట్ లు ఉండవు, ఫిజికల్ అరెస్ట్ మాత్రమే ఉంటుందన్నారు. సైబర్ స్లేవరీ పేరుతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఇతర దేశాలకు పంపి ఇబ్బందులకు గురిచేస్తారని అన్నారు. జిల్లా ప్రజలు ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి గంట (Golden Hour) లోపు 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. https://www.cybercrime.gov.in/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేస్తూ, మద్యం తాగి వాహనాలను నడిపే వాహన దారీలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనదారులతో మర్యాదగా మాట్లాడాలన్నారు. ఈవాహనాల తనిఖీలలో ఎఆర్ డియస్పీ నరేందర్, వెహికిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ. రామరావ్ ఉన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ కిరణ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సైబర్ క్రైమ్ డియస్పి వేణు గోపాల్ రెడ్డి ఇన్స్పెక్టర్ రవి మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, పాల్గొన్నారు.

# చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

- ఎంఈఓ నాగేశ్వర్ నాయక్

**పటాన్ చెరు, జూలై 22 (సిరి న్యూస్) :** ఉద్యోగులు ఉపాధ్యాయులు తమ విధి నిర్వహణలో చేసిన సేవలు పదవి విరమణ తర్వాత గుర్తింపునిస్తాయని పటాన్చెరు మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం మండల పరిధిలోని ఇస్నాపూర్ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయురాలు వడ్ల కళావతి పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉపాధ్యాయులకు పదవి విరమణ సహజం అని అన్నారు. రామ చంద్ర పురం ఎం ఈ ఓ పి పి రాథోడ్ మాట్లాడుతూ.. కళావతి తన విధి నిర్వహణ లో సమయ పాలన పాటించి మండలం లోనే మంచి టీచర్ గా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మాదవి, ఎం పి టీ సి మాజీ ఉప సర్పంచ్, నాయకులు టీచర్లు శుభ రత్నం, జ్యోతి, సుగుణ, ఎం ఐ ఎస్ ఉమా రాణి, బచ్చు గుడా జ్యోతి, సి ఆర్ పి లు శేషాద్రి, భాస్కర్, యాదయ్య, పి ఆర్ టీ యు మండల శాఖ అధ్యక్షులు విఠల్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు చంద్ర శేఖర్, రాంచందర్, దేవి దాస్, కే వి రవీందర్, పాల్గొన్నారు.






# అచ్యుతానందన్ మృతి తీరని లోటు

- నిబద్ధత క్రమశిక్షణ కలిగిన మహోన్నత నేత
- సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు

**సదాశివపేట. జులై 22 (సిరి న్యూస్) :** కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పీడిత ప్రజల పోరాట యోధుడు అచ్యుతానందన్ మృతి కార్మిక కష్టజీవులకు తీరని లోటని, నిబద్ధత క్రమశిక్షణ కలిగిన మహోన్నత వ్యక్తి అయిన అని సీపీఎం జిల్లా కార్యదర్శి జి. జయరాజ్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నిన్న సాయంత్రం మృతి చెందాడని తెలిపారు. స్థానిక సదాశివపేట సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి. జయరాజ్ మాట్లాడుతూ అచ్యుతానందన్ కేరళ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా గొప్ప సేవలందించారన్నారు. క్రమశిక్షణ కల్గిన ఆదర్శవంతమైన కమ్యూనిస్ట్ నేత అన్నారు. ఆయన ఆశయ సాధనలో మనమంతా ముందుకు సాగాలని ఆకాక్షించారు. ఆయన నిబద్ధత, క్రమశిక్షణ కల్గిన జీవితాన్ని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మతోన్మాద శక్తులను ఓడించి వామపక్ష ప్రజాస్వామ్య, లౌకిక శక్తులను ముందుకు తేవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సదాశివపేట ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్ సిపిఎం నాయకులు భూషణం రమేష్ గౌడ్ ఆంజనేయులు ఏ సబ్, శివకుమార్ ఖయ్యూం హరికృష్ణ ,మల్లేశం రాములు, దుర్గయ్య, గోపాల్ అఖిల్ పాల్గొన్నారు.

# కరెంటు కోతలతో రైతులకు తప్పని తిప్పలు

- దొంగ హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- నిరసన తెలిపిన నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**పెద్ద శంకరంపేట జూలై 22 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గం లో రైతులకు నిరంతర విద్యుత్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లో వోల్టేజ్ కరెంటు అందించడం ద్వారా వ్యవసాయ భూముల వద్ద రైతుల బోర్ మోటార్లు కాలిపోయి రైతులకు తలకు మించిన భారం అవుతుందని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట కేంద్రంలో ఉత్తులుర్ బ్రిడ్జి నుండి పెద్ద శంకరంపేట్ బస్టాండ్ వరకు రైతులతో కలిసి నిరసన ర్యాలీ చేపట్టారు అనంతరం రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు.. భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర పాలకులు తెలంగాణ ఏర్పడితే కరెంటు సమస్యలు ఉంటాయని ఎగతాళి చేసిన బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే రైతులకు ఇబ్బంది కలగకుండా 24 గంటల నిరంతర విద్యుత్ అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్నిదని అన్నారు.. కెసిఆర్ ప్రభుత్వం ప్రతి పంటకు రైతు భరోసా ఇస్తే రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల ముందు రైతులను మభ్యపెట్టడానికి రైతు భరోసా ఇవ్వటం విడ్డూరమని ఆరోపించారు.. నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఒక పంటకి రెండు మూడు సార్లు బోర్లు కాలిపోవడం వాటి రిపేర్లు కని రైతులు తమ సొంత డబ్బులు 10 నుండి 20వేల వరకు ఖర్చు పెట్టుకుని నష్టపోతున్నారని కెసిఆర్ ప్రభుత్వంలో రైతును రాజు చేస్తే రైతుల బతుకులను రేవంత్ రెడ్డి ఆగం చేశాడని విమర్శించాడు.. కెసిఆర్ ప్రభుత్వంలో ఒక రైతు ట్రాన్స్ఫారం డిడి కడితే ట్రాన్స్ఫారం తో పాటు ఐదు స్తంభాలు వాటికి సంబంధించిన పూర్తి మెటీరియల్ అందించారని కానీ ఈ ప్రభుత్వంలో డి డి లు కట్టిన సకాలంలో అందించడం లేదని ఒక ట్రాన్స్ఫారానికి కేవలం రెండు స్తంభాలను మాత్రమే ఇస్తున్నారని మిగతా మూడు స్తంభాలకు అదనంగా డబ్బు చెల్లించి తెచ్చుకోవడం రైతులకు తలకు మించిన భారం అవుతుందని ఆరోపించారు.. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అవుతున్న ఒక్క చెరువు కట్టలపై తట్టెడు మొరంపోసి రిపేర్ చేయలేకపోయారని గండీలు పడి ఉన్న చెరువు కట్టలు కుంటల నుండి వర్షం పడ్డప్పుడు నీరు వృధాగా వెళ్లడంతో స్టోరేజ్ కెపాసిటీ తగ్గిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్..బి ఆర్ ఎస్ నాయకులు లక్ష్మీ రమేష్.. సురేష్ గౌడ్.. మాణిక్ రెడ్డి.. బూత్కూరి సుభాష్.. బొండ్ల దత్తు ..శంకరయ్య.. అంజయ్య.. వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన బి ఆర్ ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు..

# ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

- వ్యవసాయ అధికారి నాగ మాధురి



**పాపన్నపేట (సిరి న్యూస్):** పాపన్నపేట మండలంలోని పొడిచ్చన్ పల్లి రైతు వేదికలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ రిసోర్సెస్ కంపెనీ డైరెక్టర్ రంగ నాయకులు, మండల వ్యవసాయ అధికారి నాగమాధురి, మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని అధికారులు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు మొక్కల పంపిణీ నుండి ఎరువులు, డ్రిప్ పరికరాలు, అంతర పంటల సాగు వరకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని అధికారులు రైతులకు వివరించారు.

**ఆర్థిక ప్రయోజనాలు**
**అధిక రాయితీలు**

ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఆర్థికంగా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. అని సదస్సులో ప్రకటించిన రాయితీలు ఇలా ఉన్నాయి

**ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీ**
**బీసీ రైతులకు 90 శాతం రాయితీ**
**ఇతర వర్గాలకు 80 శాతం రాయితీ**

నిరంతర ఆదాయం తక్కువ నష్టాలు! ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు దీర్ఘకాలికంగా లాభాలు అందిస్తుంది.

ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగో సంవత్సరం నుండి 30 ఏళ్ల వరకు రైతులకు నిరంతరం ఫలసాయం లభిస్తుంది. రైతులకు ఎకరాకు నికరంగా రూ. 1,50,000/-వరకు ఆదాయం పొందే అవకాశం ఉంది. ఈ పంటకు చీడపీడలు, కోతులు, ప్రకృతి వైపరీత్యాల బెడద తక్కువగా ఉంటుంది.వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్! ప్రస్తుతం వరి సాగు చేస్తున్న రైతులు పంట మార్పిడి దిశగా ఆయిల్ పామ్ సాగును ఎంచుకోవచ్చని అధికారులు సూచించారు. పాపన్నపేట మండలంలో ఇప్పటికే 25 ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగులోఉన్నట్లు వ్యవసాయ అధికారి పి నాగమాధురి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ రిసోర్సెస్ కంపెనీ డైరెక్టర్ రంగ నాయకులు, మండల వ్యవసాయ అధికారి నాగమాధురి, ఏఈఓ అభిలాష్, ఫీల్డ్ ఆఫీసర్ శంకర్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్‌ఫండ్ వరం

- ఎమ్మెల్యే సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింత స్వామి



**శివంపేట్ జులై 22 (సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో పిల్లుట్ల గ్రామానికి చెందిన సోమన్న గారి పోచ గౌడు హాస్పిటల్ ఖర్చులకు 51,000 వేల రూపాయలసీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింత స్వామి, పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్, మాజీ ఎంపీటీసీ గొల్ల నాగయ్య ,గుర్రాల గణేష్ ,సంద్ర సతీష్, సంద్ర సుదర్శన్ ,బుర్ర పోచ గౌడ్, పిల్లి మధు ,పిల్లి కృష్ణ, డప్పు నర్సింలు ,చింత మధు, కమ్మరి సురేష్ ,పాలడుగు వెంకటేష్ ,బోను పుల్లయ్య, గుర్రాల సాయిలు, గుల్లయ్య గారి రామచంద్ర,పిల్లి శ్రీనివాస్ , దాసరి వీరేష్ మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంటల సాగుపై అవగాహన

- రైతుల పంటలను పరిశీలించిన మండలవ్యవసాయ అధికారి నాగం



**పెద్దశంకరంపేట్, జూలై 22 ( సిరి న్యూస్):** పెద్దశంకరంపేట్ మండలంలోని ఉత్తులూరు, రామోజీపల్లి రైతుల పంటలను పరిశీలించి పెసర్లు, మినుములు, కంది.. పత్తి పంటలను పరిశిలించి రైతులకు అవగాహన కల్పించారు పెసర్లు, మినుములు ఎప్పటికప్పుడు కలుపు తీసుకొవలిన్నరు దిగుబడి ఎక్కువగా ఉంటుంది.. కంది. పత్తి పంటలను ఏపిడ్స్, ఔసిడ్స్ పురుగుల ఉద్రుత్తి గురించి వివరించారు . వీటి నివారణకు పసుపు, తెలుపు మరియు నీలం రంగు ఓగురు పూసిన అట్టలను (10 చొప్పున) అమర్చుకోవాలి. పురుగులు వీటిని ఆకర్శించి జిగురుకు అతుక్కుని చనిపోతాయి, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ముందుగా విత్తుకున్న పత్తి లో రసం పీల్చే పురుగులు ఆకర్షించుటకు అనుకూలం, ముందు జగ్రత్తగా కాండానికి బాట్టు పద్ధతిలో కాండానికి పూసే పద్ధతిలో మోనోక్రోటోఫాస్ + నీరు (1:4) నిష్పత్తి మిశ్రమ ద్రావణాన్ని కాండానికి చల్లాలి దీనిని 30-45 రోజుల పత్తి పంట దశలో చేయాలి. దీనివలన పురుగుల ఉద్రుత్తి తగ్గి మొక్క ఆరోగ్యంగా పెర్గుతుంది. వరిలో నాటు సమయంలో ప్రతి పది వరుసల వరి నాటులో ఒక కాలిబాట వదిలినచో, సూర్యరస్మికి మొకలు ఏపుగా పెరగడానికి, ఎరువుల యజమాన్యానికి ఉపయోగపడతాయి.

# వరిపంటలపై అవగాహన

- జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్



**చిన్నశంకరంపేట జూలై 22 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని అంబాజీపేట గ్రామంలో వరి పంటలపై జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వరిలో నాటు వేసుకొనేముందు వరి మొక్క కొనాలను త్రోంచి నాటు వేసుకోవడం వలన వరి పైరును ఆశించే కాండం తొలుచు పురుగును నివారించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఏ వినయ్ కుమార్, ఏవో వందన, యాదగిరి, మధులిక, రైతులు పాల్గొన్నారు<.





# జిల్లాలో యూరియా కొరత లేదు

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- ప్రభుత్వ ప్రాథమిక సహకార కార్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్

**శివంపేట్ జూలై 22 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక సహకార సంఘం కార్యాలయము ను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలతో పోల్చితే మన జిల్లాలో యూరి యా కొరత లేదని రైతుల పంటలకు సరిపడే యూరియా ఉందని, ఎవరైనా కావాలని కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే మాత్రం తప్పకుండ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంగళవారం శివ్వంపేట పీఎసీఎస్ బ్యాంకు గోదాములో ఉన్న యూరియా నిల్వలను జిల్లా కలెక్టర్ ఆక స్మికంగా తనిఖీ చేశారు. యూరియా స్టాక్ ఎంతుంది.. ఇప్పటి వరకు రైతులకు ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా విక్రరించారు.. ఇప్పుడున్న యూరియా సరిపోతుందా లేదా అని మండల వ్యవసాయకాధికారి లావణ్యను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలిం చి, పలు సూచనలు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 5 వేల మెట్రి క్ టన్నుల యూరియా అందుబాటులో ఉంద ని, యూరియా లేదని ఎవరైనా సరే తప్పుడు వదంతులు సృష్టిస్తే, తప్పుడు కథనాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అన్ని పర్టీలైజర్ దుకాణా లలో ఎరువులకు సంబందించిన స్టాక్ వివరా లు తప్పకుండ ఉండాలని, ఎన్ని బ్యాగులు యూరియా ప్రస్తుతం దుకాణంలో ఉన్నాయో వివరాలు తెల్పేలా బోర్డులు ఏర్పాటు చేయిం చాలని ఆయన ఆదేశించారు.పర్టీలైజర్ దుకా ణాలను ప్రతి రోజు తనిఖీ చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యూరియా వివరాలను రెవి న్యూ అధికారులు తప్పకుండ తనిఖీ చేస్తారని, పోలీస్ అధికారులు కూడ విస్తృతంగా యూరియా తనిఖీలు చేపడతారని ఆయన వివరించారు. రైతులకు యూరియాను విక్ర యించకుండా కంపెనీలకు, డీజిల్ తయారీ దారులకు అమ్మితే డీలర్లపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరిం చారు. పర్టీలైజర్ దుకాణాల ద్వారా ఇదివరకు రైతులకు అమ్మిన యూరియా వివరాలను వ్యవసాయ అధికారులు సేకరించి, గ్రామాలకు వెళ్లి రైతులు వేసిన పంట వివరాలు, యూరియా తీసుకున్నది.. వాడుకు న్నది నిజమేనానని దర్యాప్తు చేయాలని ఆయన ఆదేశించారు.రైతుల పేర్లు చెప్పి ఇత రులకు యూరియాను అమ్మితే డీలర్ షిప్ లు రద్దు చేస్తామని, అన్ని షాపులలో యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన ఆదేశిం చారు.యూరియా కోసం జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని, బస్సులు, బహిరంగ ప్రదేశాలలో టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు అందుబాటులో ఉంచుతామని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో పీఎ సీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, సీఈఓ మధు యాదవ్, ఏఓ లావణ్య, ఎఈఓ వినీత భవాని, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మ ఆశీస్సులు

# అందరిపై ఉండాలి

- ప్రజల శ్రేయస్సు, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఆకాంక్ష
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**చేగుంట జూలై 22 (సిరి న్యూస్) :** మహంకాళి, అమ్మ ఆశీస్సులు, రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల పై ఉండాలని కోరుకున్నట్లు రాష్ట్ర గనుల, కార్మిక శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు, చేగుంట పట్టణ కేంద్రంలో శ్రీ మహంకాళి ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు భాగంగా చేగుంట పట్టణ యూవనాయకులు సంద్రుగు శ్రీకాంత్, బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహార బండి ఊరేగిం పు, సాంస్కృతిక కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,పూజాల హరికృష్ణ, ఆవుల రాజిరెడ్డి,కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు ఉసికే శ్రీనివాస్ ఆధ్వర్యంలో వచ్చిన అతిథులకు శాలువాతో సత్కారం చేశారు, ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి,ఉపాధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు, నియోజకవర్గ వివిధ మండల అధ్యక్షులు, ఆత్మ కమిటీ చైర్మన్, సొసైటీ చైర్మన్లు, తాజా మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## బాల కార్మిక వ్యవస్థను

# నిర్మూలిద్దాం




- బడీడు పిల్లలు పాఠశాలకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలి
- బాలల బాల్యం కార్మికులు, కర్షకులుగా ఉండొద్దు
- ఆపరేషన్ ముస్కాన్ లో 20 రోజుల వ్యవధిలో 84మంది బాలల సంరక్షణ
- జిల్లా వ్యాప్తంగా 50 కేసుల నమోదు
- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు

**మెదక్ కలెక్టరేట్, జులై 22 (సిరి న్యూస్):** మెదక్ జిల్లాలో అన్ని శాఖల సమన్వ యంతో ఆపరేషన్ ముస్కాన్ దిగ్విజయంగా కొనసాగుతుం దని, అన్ని శాఖల సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దామని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపీఎస్ పిలుపునిచ్చారు. మంగళ వారం పోలీసు కార్యాలయం నందు వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారం భమైన సందర్భంగా 20 రోజుల వ్యవధిలో అనేక మంది బాల కార్మికులను గుర్తించరన్నారు. జిల్లాలో ముఖ్యంగా హోటల్లు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మి



కులను గుర్తించి వారిని తల్లి దండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల బాల్యం బడులకు అంకితం కావాలని,కాని కార్మికులుగా కర్షకులుగా కొనసాగ రాదని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 84 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు మరియు సంరక్షణ స్థలాలకు చేర్చడం జరిగిందని. జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 కేసులను నమోదు చేసినట్లు, బాల కార్మికులను పనిలో ఉంచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతా యని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసాగాలని ప్రతిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ బాల కార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. తరవాత ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్ను జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరించారు. చదువును మధ్యలో మానేసిన విద్యార్థులు ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవ లన్నారు. ఓపెన్ స్కూల్ లో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలు సాధించారాని రెగ్యులర్ కోర్సుస్ కు సమానమైన అవకాశాలన్ని కూడా ఓపన్ స్కూల్ లో చదువుకున్న విద్యార్థులకు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ మరియు DCPO శ్రీమతి కరుణశ్రీ, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ చైర్మన్ ఉప్పలయ్య, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి రాజు, DCRB ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు రుణాలు, శ్రీనిధి రుణాలు ఆన్‌లైన్‌లో చెల్లించాలి

- మెదక్ జిల్లాలో మనోహరాబాద్ లో మోడల్ గా అమలు
- జిల్లా అడిషనల్ డీఆర్డీవో సరస్వతి




**మనోహరాబాద్, జూలై 22 (సిరి న్యూస్) :** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం, సమాజంలో గౌరవం పెంచడానికి ప్రభుత్వం బ్యాంకుల ద్వారా, శ్రీనిధి ద్వారా రుణాలను అందించి ఆదుకుంటుందని జిల్లా అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లోని మండల సమైక్య కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా, శ్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలను ఇక నుండి ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా చెల్లించాలని ఆమె మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. ఈ సదుపాయం మెదక్ జిల్లాలోని మనోహరాబాద్ మండలంలో మొట్టమొదటిసారిగా ఒక మోడల్ గా జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం పెంటాగౌడ్, అధ్యక్షురాలు లతా, సువార్త, రాణి, రమ్య, గంగా, కార్యనిర్వాన సభ్యులు సీసీలు కృష్ణవేణి , విజయలక్ష్మి, శోభారాణి, వివోఏలు, గ్రామ సంఘం లీడర్లు పాల్గొన్నారు.

# అప్పాజీపల్లిలో ఆషాడ మాస బోనాలు



**కొల్చారం జులై 22 (సిరి న్యూస్) :** ఈ మాసంలో ఆషాడ చివరి రోజు కాబట్టి తెలంగాణ వ్యాప్తంగా అమ్మవారి ఆలయాలకు భక్తులు బోనాలు సమర్పించారు. ఆషాడ బోనాలు అంటే 'బోనం' అంటే భోజనం అని ఇది అమ్మవారికి సమర్పించే నైవేద్యం అని, గ్రామా ప్రజలు గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పిస్తారు. ఈరోజు అప్పాజీపల్లి గ్రామంలో భక్తులు ఆట పాటలతో డీజే సప్పుడులతో దుర్గమ్మ,పోచమ్మ,ఆలయాలకు ఊరేగింపుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో చింతకింది కిషన్, కొంగోటి వీరేశం, కన్నెబోయిన ధనరాజ్, కన్నెబోయిన సిద్దిరాములు, మానేపల్లి విజయ్,చలం శేఖర్, చింతల భాగయ్య, చింతల యాదయ్య, చింతల సురేందర్, చలం మల్లేశం, కన్నెబోయిన అంజయ్య, కన్నెబోయిన అశోక్, కన్నెబోయిన యాదయ్య, కన్నెబోయిన శ్రీనివాస్, కన్నుబోయిన నర్సింలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని చల్లంగా చూడు తల్లి అని గ్రామ దేవతలను వేడుకున్నారు.

# ప్రధాన మంత్రి బీమా చెక్కుల పంపిణీ



**పెద్దశంకరంపేట జూలై 22 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట్ మండల పరిధిలో వీరోజు పల్లి గ్రామానికి చెందిన గుత్ప సాయిలు, లింగాయపల్లి రాజు, లంబాడి గోపాల్ సోమ్లా తాండ ,తాంగేడిపల్లి లక్ష్మి.బోడగట్టు వెంకయ్యగారి రాములు.కమ్మరికత్త. 5 గురు వివిధ కారణాల వల్ల చనిపోయిన. వారికి టి జి పి తెలంగాణ గ్రామీణ బ్యాంకు పెద్ద శంకరంపేట పి ఎం జె జె బి వై సంవత్సరానికి 436.. పి ఎం ఎస్ బి వై 20 బీమా చేసుకొని ఉండడం వల్ల బీమా రూపాయలు ఒక్కకొక్కరికి ₹2లక్షలు వారి కుటుంబ సభ్యులకు.నామిని అకౌంటు లో జమ చేయడం జరిగింది. బ్యాంకుల లో ఉన్నటువంటి ఇన్సూరెన్స్ పథకాలను అందరూ విని యోగించుకోవాలని బ్యాంక్ మేనేజర్, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీజీబి బ్యాంక్ మేనేజర్ నీరవ్..ఫీల్డ్ ఆఫీసర్ వినయ్, మరియు సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ అజయ్ కుమార్. మహేశ్వర్ గౌడ్, బ్యాంకు మిత్ర నవీన్ కుమార్ సెక్రెటరీ సిద్దు,తాజా మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఇష్టానుసారం వైద్యం చేస్తే చర్యలు తప్పవు

- ఆర్ఎంపీ దవాఖానాలు తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ వో అనిలా..



**రామాయంపేట జూలై 22 (సిరి న్యూస్) :** రామాయంపేట పట్టణంలోని గణపతి ఆయుర్వేదిక ఆర్ఎంపీ దవాఖానాను డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ అనిలా మంగళవారం తనిఖీ చేయడం జరిగింది. ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీ చేసినట్లు సమాచారం. ఇస్తానుసారంగా వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈమె వెంట ప్రగతి ధర్మారం వైద్యురాలు హరిప్రియ, మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ రావు, డెమో ఆఫీసర్ శ్రీనివాస్ ఉన్నారు.

# రైతులందరికి రుణమాఫీ చేయాలి

- సన్నవడ్లకు బోనస్ ఇవ్వాలి
- మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్



**శంకరంపేట జూలై 22 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని రుద్రారం గ్రామ మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్ మాట్లాడుతూ రైతులకు 2 లక్షల రూపాయలు వరకు రుణమాఫీ చేస్తానని చెప్పి కొందరికి మాత్రమే చేసిందని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఎలక్షన్ ముందట కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు కనీసం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయలేదు బ్యాంకు అధికారులు తప్పనిసరిగా బ్యాంకు రుణము కట్టాలని కట్టని యెడల తగిన చర్యలు తీసుకుంటామని రైతులను ఒత్తిడికి గురిచేస్తున్నారని అన్నారు. సన్నరకం వడ్లకు కూడా ఇప్పటివరకు 500 రూపాయలు బోనస్ ప్రకటించి బోనసులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య



**శివంపేట్ జూలై 22 (సిరి న్యూస్) :** శివ్వంపేట మండల కేంద్రంలోని మగ్దుంపూర్ శివారులో చోటుచేసుకుంది. నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తిని తలపై బండరాయితో కొట్టి చంపినట్లు అనవాళ్లు కనిపిస్తున్నాయి అని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులసమాచారం మేరకు సంఘటన స్థలానికి సిఐ రంగాకృష్ణ, ఎస్సై మధుకర్ రెడ్డి చేరుకొని విచారణ చేపట్టారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ.. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ వచ్చిన తర్వాత పరిశీలించి, మృతుదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలిస్తామని తెలిపారు. మృతున్ని సంఘటన స్థలాన్ని వద్దనే చంపారా లేదా వేరే చోట చంపి ఇక్కడ పడి వేశార అనే కోణంలో పరిశీలిస్తున్నారు.

# భవిత కేంద్రంను ప్రారంభించిన మండల విద్యాధికారి

**వెల్దుర్తి జులై 22 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం లోని ప్రాథమిక పాఠశాల యందు ప్రత్యేక విద్యార్థుల కోసం భవిత కేంద్రము ను మండల విద్యాధికారి యాదగిరి, మెదక్ సీఎంఓ, రాజు, ప్రారంభించడం జరిగింది ఈ భవిత కేంద్రం ద్వారా మానసిక సమస్య కలవారు వినికిడి సమస్య గలవారు భాషా సంబంధమైన సమస్య గలవారు తక్కువదృష్టిలోపం ఉన్న దివ్యాంగులు ప్రత్యేక విద్యను పొందుటకు అవకాశం కలదు అదేవిధంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సృజన,ప్రత్యేక ఉపాధ్యాయుడు వరుణ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యా యులు ప్రారంభంలో పాల్గొనడం జరిగింది.



# బీసీ గర్ల్స్ హాస్టల్ బాలికలకు వార్డెన్ కుమారుడి వేధింపులు

- వార్డెన్‌కు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం
- వార్డెన్‌కు వత్తాసు పలుకుతున్న హాస్టల్ సిబ్బంది
- బాలికల తల్లిదండ్రులతో కలిసి పీఎస్ లో ఫిర్యాదు





**నారాయణఖేడ్ జూలై 22 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ పట్టణంలోని బాలికల బిసి హాస్టల్ లో వారెన్ కుమారుడు విద్యార్థినీలను వేధిస్తున్న సంఘటన.. రోజు తాగి వచ్చి బాలికలపై చేతి వేస్తూ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వార్డెన్ కుమారుడు మాజీ కౌన్సిలర్ రాజేష్, నారాయణఖేడ్ పట్టణంలోని బీసీ గర్ల్స్ బాలికల హాస్టల్ వార్డెన్ శారద, కుమారుడు రాజేష్ తమను వేధిస్తున్నాడని వార్డెన్ కు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో విద్యార్థినీలు వేధింపులు భరించక స్వయంగా తల్లిదండ్రులను పిలిపించుకొని వారి సమక్షంలోనే హాస్టల్ నుండి పోలీస్ స్టేషన్ వరకు కాలినడకన వెళ్లి వారి గోడును పోలీసులతో విన్నవించి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన విద్యార్థినులు రాజేష్ , తమను అసభ్యకరంగా తాకుతున్నాడని హాస్టల్ సిబ్బందికి ఫిర్యాదు చేస్తే.. అన్నలాంటి వాడే ఏం అవ్వదు సర్దుకపోండి అంటూ ఉచిత సలహాలు ఇస్తూ తిరిగి బాలికలను తిట్టిన హాస్టల్ సిబ్బంది.రాజేష్ ప్రవర్తన పట్ల తన తల్లి శారదకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆందోళనకు దిగిన బాలికలు తనను ఎవరూ ఏమి చేయలేరని ప్రభుత్వం మాదేనని రాజేష్, అసభ్య పదజాలంతో దూషిస్తాడని ఆరోపిస్తున్న విద్యార్థినులు తమను వేధిస్తున్న నాయకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బీసీ బాలికల హాస్టల్ విద్యార్థినులు..

## హాస్టల్‌ను పరిశీలించిన డైరెక్టర్ జగదీష్

నారాయణఖేడ్ పట్టణంలో బీసీ గర్ల్స్ హాస్టల్ వసతి గృహాన్ని బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జగదీష్. నారాయణఖేడ్ ఎస్ ఐ పివి చరణ్ రెడ్డి, పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను వేధిస్తున్న విషయంపై విద్యార్థినిలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులను అసభ్యకరంగా వేధించిన వారిపై ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. వార్డెన్ శారద ఆమె కుమారుడు రాజేష్, పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినులపై ఎవరైనా వేధింపులకు గురిచేసిన పోలీసులకు సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ నివేదికను కలెక్టర్ కు ఇవ్వడం జరుగుతుందని ఆ తరువాత తుది నివేదిక వచ్చాక వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామని బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జగదీష్ తెలిపారు. పలు సంఘాలకు చెందిన నాయకులు బీసీ గర్ల్స్ హాస్టల్ ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు వార్డెన్ ని వెంటనే సస్పెండ్ చేసి ఆమె కొడుకు పై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## వార్డెన్ కు వత్తాసు పలుకుతున్న పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ సౌజన్య

బీసీ గర్ల్స్ హాస్టల్ వద్దకు పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ సౌజన్య వచ్చి విద్యార్థినిలకు ధైర్యం ఇవ్వవలసింది పోయి వార్డెన్ శారదాకే వత్తాసు పలుకుతూ మీరు కాంప్రమైజ్ కావాలని లేకపోతే కోర్టుల చుట్టూ తిరగవలసి వస్తుందని విద్యార్థినులను భయభ్రాంతులకు గురిచేసిన పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ సౌజన్య , ఈ విషయంపై మీడియా ఆమెను వివరణ కోరగా మీడియా కూడా అతిగా చేస్తున్నారు. మీరు తగ్గించుకోండి అని మీడియా పై దురుసుగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్ దీంతో తిరగబడిన మీడియా ఒక మహిళ అయి ఉండి విద్యార్థినులకు ధైర్యం ఇవ్వవలసింది పోయి విద్యార్థినిలకు భయభ్రాంతులకు గురి చేస్తారా అని విలేకరులు నిలదీయడంతో మెల్లగా అక్కడి నుండి జారుకుంది. దీంతో విద్యార్థినీయుల తల్లిదండ్రులు పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ పై మండిపడ్డారు. ఇలాంటి ప్రిన్సిపల్ ఉండడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని విద్యార్థినిల తల్లిదండ్రులు బగ్గుమన్నారు.

# హాస్టల్ వార్డెన్ శారదని విధుల నుండి తొలగించాలి

**నారాయణఖేడ్ జులై 22 (సిరి న్యూస్) :** డల కేంద్రంలో ఉన్న బీసీ బాలికల కళాశాల హాస్టల్ విద్యార్థులపై వార్డెన్ శారద కుమారుడు వేధింపులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ కలెక్టర్ కార్యాలయంలో యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏవో ఆంథోనీ డైయోనిసియే కి వినతిపత్రం సమర్పించిన. యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ, నారాయణఖేడ్ మండల కేంద్రంలో బీసీ బాలికల కళాశాల హాస్టల్ శారద వార్డెన్ కుమారుడు హాస్టల్ కి వెళ్లి విద్యార్థినిలను వేధింపులకు గురి చేస్తున్నాడన్నారు. విద్యార్థినిలు పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేశారన్నారు.వార్డెన్ సక్రమంగా రాక తన కుమారుడు బాలికల హాస్టల్ కు వెళ్ళమని చెప్పడంతో తరచుగా హాస్టల్ వెళ్లి విద్యార్థులను పిలిచి వాళ్ల మీద చేతులు వేస్తూ ఆసభ్యకరంగా ప్రవర్తించేవాడని విద్యార్థులు చెప్పుకొచ్చాఅన్నారు. అక్కడ పనిచేస్తున్న వర్కర్స్ కి చెప్పిన ఏం ప్రయోజనం లేదు. చెపితే మీ అన్నలాంటి వాడె కథ అతనిది పెళ్లయింది.వార్డెన్ కుమారుడే కదా వస్తే తప్పేముంది, అని వర్కర్స్ విద్యార్థినీల ను బెదిరింపులకు పాల్పడడం జరిగిందని అన్నారు. ఇన్ని అరాచకాలు చేసిన విద్యార్థినీలు భరిస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం బయటికి చెప్పితే హాస్టల్ నుండి పంపిస్తామని వారిని భయాందోళనలకు గురిచేశారు. ఇలాంటి నీచమైన వార్డెన్ ని ఎక్కడ చూడలేమని వార్డెన్ కుమారుడు తాగి వచ్చి రోజు ఇలాంటి అరాచకాలకు పాల్పడడం సిగుచేటు అన్నారు. ఇలాంటి వాళ్లను కఠినంగా శిక్షించాలి , అరెస్టు చేసి కఠిన శిక్షపడేలా చూడాలని అప్పుడే ఇలాంటి తప్పు చేసేవాళ్లు భయపడాల్సి ఉంటుందని అన్నారు. బీసీ వెల్ఫేర్ అధికారులు హాస్టల్లను సందర్శించకపోవడంతో ఇలాంటి ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. పై అధికారులు సందర్శిస్తే ఇలాంటి సమస్యలు రావని. వీరి నిర్లక్ష్యంతోనే ఈ ఘటన జరిగింది. కాబట్టి వెంటనే వార్డెను విధులనుండి తొలగించి వార్డెన్ కుమారుని జైలుకు పంపాలని



డిమాండ్ చేశారు. అలాగే పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విద్యార్థులు పెట్టిన కేసు వెనక్కి తీసుకోవాలని విద్యార్థులను బెదిరించడం అంటే ఇలా అరాచకాలకు పాల్పడుతూ, వెనుకేసుకుని రావడం జరుగుతుంది. అంటే పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సౌజన్య కు ఏం సంబంధం అని ప్రశ్నించారు.తప్పు చేసినవారిని కాపాడాలని చూస్తున్న ప్రిన్సిపాల్ పైన కూడా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాత్రి సమయంలో తలుపులు కొట్టడం వాళ్లను బెదిరించడం, జరుగుతుంది. తక్షణమే కలెక్టర్, విచారణ జరిపి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అనిల్ ,రవితేజ పాల్గొన్నారు.

# రహదారులే అభివృద్ధికి చిహ్నాలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ. 2 కోట్లతో నూతన బీటీరోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**పటాన్ చెరు, జూలై 22 (సిరి న్యూస్) :** రహదారులే అభివృద్ధి కి చిహ్నంగా నిలుస్తాయని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధి లోని కొల్లూరు గ్లోసం హైట్స్ అపార్ట్మెంట్ నుండి రింగురోడ్డు వరకు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు అయన శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చేసే విధంగా ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో

# కలెక్టర్ల పాత్ర కీలకం

• కలెక్టర్లతో వీసీలో మంత్రులు స్పష్టీకరణ

**సంగారెడ్డి ప్రతినిధి జులై 22 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్.<అంబ ేద్కర రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ పథకాల అమలు పురోగతిని సమీక్షించారు . సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ పి.ప్రావీణ్య వీ.సీలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహాలలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తది తర అంశాలపై మంత్రులు సమీక్షిస్తూ, కలెక్టర్లకు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో వాటి అమలులో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రు లు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్ల నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ, వారంలో ఒకరోజు అధికారులు హాస్టళ్లలో బస చేయాలని ఆదేశించారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించేలా చూడాలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్ల కు నిర్వాహణ తీరును పర్యవేక్షించడంపై పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డీఆర్డీఓ జ్యోతి , గృహనిర్మాణ శాఖ పి డి చలపతిరావు ,జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి ,పౌర సరఫరాల శాఖా జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళా ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం



**ఝరాసంగం జులై 22 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని రామచంద్రనాయక్ తండాలో సోమవారం అర్ధరాత్రి ఆ తండాకు చెందిన బానోత్ సుజాత పురిటి నొప్పులతో బాధపడుతుండగా, కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారాన్ని అందజేశారు ఈ విషయాన్ని తెలుసుకున్న అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఆ తాండాకు వెళ్లి పురిటి నొప్పులతో బాధపడుతున్న సుజాతను 108 అంబులెన్స్ లో వైద్య చికిత్స నిమిత్తం ఝరాసంగం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రసవం జరిగింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు స్థానిక వైద్యాధికారిని రమ్య పేర్కొన్నారు. వారికి ఇక్కడే వైదసికిచ్చలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

• పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి



**సదాశివపేట. జులై 22 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు వెల్టూరు గ్రామంలో లబ్ధిదారులు పెంటయ్య 43,500, ఈశ్వరయ్య 26,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. చింత ప్రభాకర్ పేదల పెన్నిధి అని, చింత ప్రభాకర్ చేతులమీదుగా సీఎం ఆర్ అఫ్ చెక్కులు కోట్ల రూపాయల లో పంపిణీ చేయడం జరిగింది అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు చింత ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ యాదమ్మ కృష్ణ, సత్యనారాయణ, పాండు, సురేష్ ,చోటు, దేవయ్య, సుందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





## తపాలా కార్యాలయంలో

# అధునాతనమైన సేవలు

**సంగారెడ్డి ప్రతినిధి జులై 22 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రధాన తపాలా కార్యాలయంలో అధునాతనమైన నూతన సేవలను సంగారెడ్డి డివిజనల్ పోస్టల్ సూపరింటెంట్ శ్రీహరి మంగళవారం ఉదయం రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వనాలతో నూతన సేవలకు శ్రీకారం చుట్టారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మెరుగైన సేవలను తపాలా శాఖ ఖాతాదారులకు అందించడమే పోస్టల్ శాఖ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు .డిజిటల్ సేవలను అందిపుచ్చుకొని వాటిని ఖాతాదారుల ముంగిట్లోకి చేరవేయడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తపాలా శాఖ ఎప్పటికప్పుడు మారుతూ సులభతరమైన సేవలను ఖాతాదారులకు అందిస్తుందని, ఈ సందర్భంగా పేర్కొన్నారు. మార్కెట్లో అతి తక్కువ ధరకు సేవలను అందించే ఏకైక డిపార్ట్మెంట్ పోస్టల్ డిపార్ట్మెంట్ అని కొనియాడారు. అనంతరం స్వయంగా తనే ఒక మనీ ఆర్డర్ బుక్ చేసి క్యూ ఆర్ ద్వారా నగదును చెల్లించి కౌంటర్లో రసీదును తీసుకున్నారు. పోస్ట్ ఆఫీస్ ను అందంగా అలంకరించిన తపాల సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ సావిత్రి, హెడ్ క్వార్టర్ ఏఎస్పి రఘువీర్, పోస్ట్మాస్టర్ సాయిలు, తపాల సిబ్బంది నాగరాజు ,శ్రీనివాస్ గౌడ్, పరమేశ్వర్ ,రమేష్ ,మొయినుద్దీన్ ,నిషిత ,స్వీటీ ,కీర్తి ,ప్రవీణ్ కుమార్, ప్రణయ సిద్దార్థ ,వనజా ,ప్రశాంత్, శ్రీనివాస్ ,నరేష్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు

**మొగుడంపల్లి, జూలై 22 (సిరి న్యూస్) :** మొగుడంపల్లి మండల కేంద్రంలో ఈరోజు ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు ఉత్సవాలు మొగుడంపల్లి గ్రామంలో ఘనంగా జరుపబడ్డాయి మహిళలు గ్రామం నుండి బోనాలు ఎత్తుకొని పోతిరాజుల నృత్యాలు చేస్తూ రేణుక ఎల్లమ్మ గుడి వరకు వచ్చి బోనాలు సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో షికారి గోపాల్ కే కిష్టన్న బి రాములు కే వెంకట్ పి కృష్ణ పి లాలు కే అంజయ్య బక్క రెడ్డి వెంకట్ రెడ్డి టి రాములు మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# బాలికల పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్





**అందోల్ జులై 22 (సిరి న్యూస్) :** అందోల్ బాలికల గురుకుల పాఠశాలలో ఆందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్ సందర్శించారు. పాఠశాలలో వ్యర్థ పదార్థాలను నాలుగు అడుగుల గుంత తవ్వి వ్యర్థ పదార్థాలను గుంతలో వేయాలని సూచించారు అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, విద్యార్థులు పాఠశాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ విద్యార్థులకు తెలియజేశారు. పరిశుభ్రత ఉంటే ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని ఆయన అన్నారు. విద్యార్థులు మీ రూముల్లో ఎలాంటి ప్లాస్టిక్ వాడకూడదని పరిశుభ్రంగా ఎప్పుడెప్పుడు చెత్త చెదారం వేయరాదని ఆయన విద్యార్థులకు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో శానిటైజర్ ఇన్స్పెక్టర్ ఏ వినయ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లింగారెడ్డి, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**జహీరాబాద్ (సిరిన్యూస్) :** జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాలకల్, కోహిర్, మొగుడంపల్లి,ఝరాసంగం, జహీరాబాద్ మండలాల గ్రామాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను,ఆత్మ కమిటీ చైర్మన్. రామలింగారెడ్డి గారు,మండల అధ్యక్షులు,హన్మంత్ రావ్ పాటిల్ గారు, మాక్సూద్ అహ్మద్ , కాంగ్రెస్ నాయకులు హుగెల్లి రాములు గారు లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది.అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి డా॥ఏ. చంద్రశేఖర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వర్షంకోసం కప్పలకు పెళ్లి

**నారాయణాఖేడ్ జూలై 21 (సిరి న్యూస్) :** ఖేడ్, నియోజకవర్గం నిజాంపేట్ మండల పరిధి లోని మాణిక్ నాయక్ తండాలో వర్షాలు సమృద్ధిగా పడకపోవడంతో వేసిన పంటలన్నీ ఎండు ముఖం పడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో చేసేదేమీ లేక చిన్న పిల్లలతో ఓ కట్టెకు వేపాకుల మధ్యలో కప్పను కట్టి దానిపై బిందెలతో నీళ్లు పోస్తూ ఊరంతా ఊరేగించి వాటికి పెళ్లి చేశారు. ఈ సాంప్రదాయం పూర్వికులు వర్షాలు కురియక పోతే ఇలాగే చేసేవారని తెలిపారు. ఇలా చేస్తే వర్షాలు సమృద్ధిగా పడతాయని వారి నమ్మకం..



# నూతన ఐజీను కలిసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ జులై 22 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర నూతన ఐ జి గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్ వారి నివాసంలో తాఫ్సిర్ ఇక్బాల్ ను మర్యాదపూర్వంగా కలిసి వారికీ శుభాకాంక్షలు తెలిపిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.



# రేపు నారాయణఖేడ్ కు మంత్రి దామోదర్ రాక

**నారాయణఖేడ్ జూలై 22 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుంచి వెలువడిన ఒక ప్రకటనలో తెలిపారు.



# ఆషాడమాస బోనాల ఊరేగింపు

**ఆందోల్ జూలై 22 (సిరి న్యూస్) :** జోగిపేట మున్సిపల్ పరిధిలో 2వ వార్డ్ ఇందిరానగర్ కాలనీలో ఆషాడ మాసం బోనాలు ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆడపడుచులు అందరు కలిసి అమ్మవారికి బోనాలు తీశారు. చిన్న పెద్ద ఇంద్రనగర్ కాలనీవాసులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లుబోనాల పండుగకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చౌదరిపేట ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ రంగా సురేష్, మాజీ కౌన్సిలర్ పెట్లోళ్ల రేఖ ప్రవీణ్,మాజీ 2వ వార్డ్ మెంబర్ ధనలక్ష్మి శ్రీనివాస్, జిల్లా నాయకులు విజయ్ కుమార్, పిట్ల జగదీష్, కొణింటి రాజు, వినాయక యూత్ సభ్యులు మహిళలు, దర్జీ మల్లేశం, గోంగూలూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.